ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 18 జనవరి, 2026 | పేజీలు : 08

## పనులను పరిశీలించిన కుడా చైర్మన్ ఇనగాల



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ కుడాకు సంబంధించిన భూమిని, డెవలప్మెంట్ పనులను మున్సిపల్ కమిషనర్ కూడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి సందర్శించడం జరిగింది. పైడిపల్లి గ్రామంలో ఉన్న కుడాకు సంబంధించిన భూమిని అభివృద్ధి చేసేందుకు భూమిని పరిశీలించి ఈ భూమి అభివృద్ధి అయితే చుట్టుపక్కల ఉన్న రైతుల భూములకు గ్రామ ప్రజలకు ప్రాముఖ్యత పెరుగుతుంది అని పేర్కొన్నారు. తదనంతరం కొత్తపేట గ్రామ దారి నుండి పోతున్న ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ పాయింట్ ను పరిశీలించడం జరిగింది.అలాగే వరంగల్ బస్టాండ్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి,ఈఈ భీమ్రావు, ఏపీఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో చైర్మన్, వార్డుల రిజరేషన్లు ఖరారు

### సిద్దిపేట జిల్లాలో వార్డులకు రిజర్వేషన్లు పారదర్శకంగా ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన ప్రక్రియ సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలో దుబ్బాక.హుస్నాబాద్, గజ్వేల్ప్రజ్ఞాపూర్, చేర్యాల మున్సిపాల్టీలకు సంబంధించి రిజర్వేషన్లు ప్రక్రియ శనివారం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల అనుగుణంగా ప్రతి మున్సిపాల్టీలో 50 శాతం స్థానాలు మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళ రిజర్వేషన్లు డ్రాపద్దతిలో ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా,ప్రశాంతంగా జరిగేలా అందరు సహకరించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపాల్టీల కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**జిల్లాలో మున్సిపాల్టీలకు చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు**

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల పోరులో భాగంగా సిద్దిపేట జిల్లాలోని చైర్మన్ పీఠం కోసం రిజర్వేషన్లు ఖరారు చేశారు. జిల్లాలోని సిద్దిపేట స్పెషల్ గ్రేడ్ మున్సిపాల్టీకి బిసి జనరల్, హుస్నాబాద్ ఎస్సీ జనరల్.,గజ్వేల్ బిసి మహిళ. దుబ్బాక బిసి మహిళ. చేర్యాల ఎస్సీ మహిళకు కేటాయించారు. అలాగే సిద్దిపేట మున్సిపాల్టీ మినహా. హుస్నాబాద్, దుబ్బాక,గజ్వేల్. చేర్యాల మున్సిపాల్టీలకు వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. సిద్దిపేట మున్సిపాల్టీ పాలకవర్గం గడువు మే వరకు ఉండటంతో ఎన్నికలు జరగటం లేదు. చైర్మన్,వార్డుల రిజర్వేషన్లు కేటాయింపుతో మున్సిపాల్టీలో ఎన్నికల కోలాహలం నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.




## నేడు చలో ఖమ్మం

# జయప్రదం చేయండి



### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వరావు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** జనవరి 18న చలో ఖమ్మం జయప్రదానికై వేలాదిమంది కదిలి రావాలని సిపిఐ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. శనివారం డోర్నకల్ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, 1925 ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కాన్పూర్ లో ఆవిర్భవించి ఆనాటి నుండి నేటి వరకు పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ విద్యార్థి యువజన కార్మిక రైతు సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపర్చిన పార్టీ సిపిఐ అన్నారు. భవిష్యత్తులో కూడా అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన బరోసా ఇచ్చారు. ఈ బైక్ ర్యాలీలో సిపిఐ గ్రామ కార్యదర్శి రామగాన్ని రవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బత్తల వెంకటేశ్వర్లు, వేపాకుల పాపయ్య, రుణ వాల్, రమేష్, బొడ్డు వెంకన్న ,బాలిన మహేష్, దర్గయ్య ,నాగరాజు ,సూరి, బొల్ల వీరన్న కుదిరిపాక రమేష్ స్వామి పాల్గొన్నారు.

## చైర్మన్ రిజర్వేషన్‌పై వీడిన ఉత్కంఠ

### మున్సిపల్ చైర్మన్ పదవికి పెరిగిన డిమాండ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ పై ఉన్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర ఎన్నికల సంఘం భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బీసీ జనరల్ స్థానానికి కేటాయించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ ఏర్పాటు నుండి ఇప్పటి వరకు రెండుసార్లు ఎస్సీ మహిళకు రిజర్వుడ్ చేయడం జరిగింది. గత పది సంవత్సరాల అనంతరం భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ పదవిపై ఉత్కంఠ నెలకొంది. ఈసారి రిజర్వేషన్ ఏది వస్తుందో అని పలు పార్టీల నాయకులు ఆశగా ఎదురు చూశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ చైర్మన్ ల రిజర్వేషన్లను శనివారం ప్రకటించడంతో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని బిసి జనరల్ కి రిజర్వుడు చేస్తూ ప్రకటించడంతో ఉత్కంఠకు స్థిరపడింది.

**చైర్మన్ పదవికి పెరిగిన డిమాండ్**

భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ బీసీ జనరల్ కు కేటాయించడంతో భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతం కావడం వల్ల చైర్మన్ పదవికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఇంతవరకు రెండు సార్లు ఎస్సీ మహిళ రావడంతో వివిధ పార్టీల నాయకులకు అసంతృప్తిగా ఉండేది. ఈసారైనా రిజర్వేషన్ మారుతుందా అనే ఎదురుచూస్తున్న ప్రముఖ పార్టీలకు ఉత్సాహంగా ఉంది. ఈ సారి బీసీ జనరల్ స్థానానికి రిజర్వుడు కావడంతో ఈసారి చైర్మన్ పదవికి అత్యంత డిమాండ్ పెరిగి ప్రాధాన్యత సంతరించుకుంది.



## గ్రూప్ 3లో ఎంపికైన మండలవాసి నవీన్

ప్రజాపక్షం/పాలకుర్తి: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 3 ఉద్యోగాలలో మండలం లోని పెద్దతండా కె గ్రామ పంచాయతీ సీత్యా తండాకు చెందిన ధరావత్ నవీన్ స్టేట్ టాక్స్ ఆఫీసర్ రెవెన్యూ విభాగంలో ఎంపికై శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగాగా జాయినింగ్ ఆర్డర్‌ను అందుకున్నట్లు అతని తండ్రి యాకూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయాలను ఇంకా సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. స్టేట్ లెవల్ ఆఫీసర్‌గా నవీన్ మంచి పేరు తెచ్చుకోవాలని పలువురు అన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ అనే అంశంపై ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు రోడ్డు భద్రత అనే అంశంపైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. తదనంతరం వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ యాదవ్ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ హై స్కూల్ ఇంచార్జి హెచ్ఎం నాగభూషణం, ఉపాధ్యాయులు సురేందర్, రవీందర్, రాములు, లక్ష్మి, కల్పన తీనా, మండల సమన్వయ కర్త సమ్మయ్య, సీఆర్పీ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తీగలవేణి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

ప్రజాపక్షం/గూడూరు: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తీగలవేణి విద్యార్థిని ఎంపికైంది వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం జడ్పీహెచ్ఎస్ తీగలవేణి పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థిని జాటోత్ అమ్ములు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొల్లపూడి రాణి తెలిపారు. ఈనెల 15వ తేదీన మహబూబాబాద్‌జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపికకు పాల్గొన్న సబ్ జూనియర్ అథ్లెటిక్స్‌లో 60 మీటర్ల విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించి ఈనెల 18 నా ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది ఈసందర్భంగా రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థిని అమ్ములను ప్రధానోపాధ్యాయులు ఫారుక్ ఉపాధ్యాయ బృందం గ్రామ సర్పంచ్ రాజు అభినందించారు.

## హుండీల బహుకరణ

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని జగన్‌నాయకుల గూడెం గ్రామ శివారు వట్టి వాగు చింతల గట్టు మీని మేడారం సమ్మక్కసారలమ్మ జాతర అత్యంత వైభవంగా ప్రతి రెండు సంవత్సర కోసారి మీని మేడారం జాతర జరుగుతుంది.ఈజాతర సమ్మక్క సారలమ్మలకు గుగులోత్ నరసింహ మౌనిక దంపతులు 16 వేల విలువచేసే 2 రెండు హుండీలను శనివారం ఆలయ పూజారులకు అందజేశారు.ఈసందర్భంగా గుగులోత్ నరసింహ నాయక్ మౌనిక దంపతులను ఆలయ కమిటి సభ్యులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన జాతీయ స్థాయి ఖోఖో పోటీలు



ప్రజాపక్షం/కాజీపేట : 58వ సీనియర్ జాతీయ ఖో ఖో పోటీలు ఐదు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించబడి ఘనంగా ముగిసినట్లు ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ఖో ఖో పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో తమ అమూల్యమైన సహకారాన్ని అందించిన పత్రికా ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది,స్వచ్ఛంద సేవకులు, క్రీడాభిమానులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులకు నిర్వాహక కమిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా పోటీలకు విశేష ప్రచారం కల్పించి, క్రీడాకారుల ప్రతిభను ప్రజలకు చేరువ చేసిన పత్రికా సోదరుల పాత్ర మరువలేనిదని,అలాగే పోటీల నిర్వహణకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి, శాంతియుత వాతావరణంలో పోటీలు జరగడానికి సహకరించిన మున్సిపల్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అం దరి సహకారంతోనే 58వ సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ఇలానే క్రీడల అభివృద్ధికి మీ అందరి సహకారం అందాలని ఆకాంక్షిస్తున్నామని జంగా రాఘవరెడ్డి తెలిపారు.

## జ్యోతి బసు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




ప్రజాపక్షం/హనుమకొండ: ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, లౌకికత్వాన్ని కాపాడుతూ, వామపక్ష రాజకీయాలకు విశిష్టమైన గుర్తింపును తీసుకొచ్చిన మహనీయుడు జ్యోతిబసు అని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం రామ్ నగర్ లోని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యాలయంలో జ్యోతి బసు 16వ వర్ధంతి కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జ్యోతిబసు చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమానికి చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు, సుదీర్ఘకాలం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కామ్రేడ్ జ్యోతి బసు వర్ధంతి సందర్భంగా సిపిఎం ఘన నివాళులు అర్పిస్తోందన్నారు. భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక పేజీని లిఖించుకున్న మహా రాజనీతిజ్ఞుడు జ్యోతి బసు. ఎక్కడ రాజకీయాల గురించి మాట్లాడినా జ్యోతి బసు పేరు ఖచ్చితంగా లేవనెత్తుతారంటే అతిశయోక్తి కాదు. వరుసగా 23 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన తొలి వ్యక్తిగా నిలిచారన్నారు. కామ్రేడ్ జ్యోతి బసు తన రాజకీయ జీవితమంతా శ్రమజీవుల, రైతుల, పీడిత వర్గాల హక్కుల కోసం అంకితభావంతో పోరాడారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, లౌకికత్వాన్ని కాపాడుతూ, వామపక్ష రాజకీయాలకు విశిష్టమైన గుర్తింపును తీసుకొచ్చిన నాయకుడిగా ఆయన దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)ను ప్రజల్లో బలమైన శక్తిగా తీర్చిదిద్దడంలో, వామపక్ష ఐక్యతకు మార్గదర్శకత్వం వహించడంలో కామ్రేడ్ జ్యోతి బసు పాత్ర అనితరసాధ్యం. నేటి పరిస్థితుల్లో ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు మరింత ప్రాసంగికంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, బొట్ల చక్రపాణి, రాగుల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, మంద సంపత్, నాయకులు నరేష్, యాదగిరితదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సమస్యలపై మేడారం క్యాబినెట్లో చర్చించాలి



ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ: ఈనెల మేడారంలో జరిగే క్యాబినెట్ సమావేశంలో ఆదివాసుల సమస్యలపై చర్చించి ఆమోదం తెలిపాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఆగబోయిన రవి డిమాండ్ చేశారు.శనివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత మొట్టమొదటి సారిగా రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ మేడారంలో జరగడం సంతోషంగా ఉందని ప్రభుత్వానికి ఆదివాసుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా ప్రభుత్వానికి పలు డిమాండ్లను వినిపించారు. ముఖ్యంగా మేడారం జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని అన్నారు.జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ఆ స్థానంలో కొత్త జీవో తీసుకువచ్చి చట్టం చేసి ఏజెన్సీ ఆదివాసి నిరుద్యోగ యువతకు 100 శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఏజెన్సీలో ఆదివాసులకు నియమించేందుకు ఒక జీవం తీసుకురావాలని అన్నారు ఉమ్మడి జిల్లాలో ఏజెన్సీ ఆదివాసి యూనివర్సిటీలను ఉర్పాటు చేయాలని ఆదివాసీల ఉద్యోగులకు పిజీ హెచ్ఎం వరకు 100 శాతం పద్ధతి కల్పించాలని ఆదివాసిల పోడు భూములకు పట్టాలి ఇచ్చి ఆ భూములను రెవిన్యూ భూములను పరిగణించాలని అట్టి భూములకు పంట రుణాలు కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## హామీని అమలు చేయాలని గవర్నర్‌కు పోస్టు కార్డులు

ప్రజాపక్షం/జనగామ: ఆర్‌టిసి ప్రభుత్వంలో అమలు చేస్తామని ఎన్నికల ముందుకు కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జనగామ ఆర్‌టిసి డిపో కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం గవర్నర్‌కు పోస్టుకార్డులు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆర్‌టిసి కార్మికులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రెండేళ్ళు అవుతున్నా ఆర్‌టిసి విషయంలో ఎలాంటి ప్రకటన చేయడం లేదని వెంటనే విలీనం గురించి నిర్ణయం తీసుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న రెండు పిఆర్‌సిలను ఇచ్చి కార్మికుల కట్టాలు తీర్చాలన్నారు. సరియైన వేతనాలు లేకపోవడం వలన పిల్లల్ని మంచి స్కూల్‌లో చేర్పించే పరిస్థితిలో ఆర్‌టిసి కార్మికులు లేరన్నారు. ఈ కార్యక్రమంలో గిరిమల్లె రాజు, బి రామక్రిష్ణ, ఎండి గౌస్, రాజయ్య, మదుసూధన్, నర్సింగరావు, టిఆర్ కృష్ణ, బలరాం, సంధాని, హరీష్, కర్నాకర్, సదయ్య, రహీం పాల్గొన్నారు.

## సేవా పథంలో లయన్స్‌క్లబ్

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: చలికాలం దృష్ట్యా పేదలకు, కార్మికులకు లయన్స్‌క్లబ్ అండగా నిలిచి దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని జఫర్‌గఢ్ సర్పంచ్ పుల్ల మోహన్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య అన్నారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం జఫర్గఢ్ గ్రామ పంచాయితీ సిబ్బందికి దుప్పట్లను పంపిణీ చేశారు. క్లబ్ రీజియన్ చైర్మెన్ పొన్నాల సంయుక్త సహకారంతో ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని, వీటిని మరిన్ని గ్రామాలకు విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మంచాల ఎల్లయ్య, మెంబర్ సంతోష్ కుమార్, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, రాజు, పీఆర్‌వో శ్రవణ్‌కుమార్, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, రాజు, మదన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర భూములను పరిరక్షించాలి

ప్రజాపక్ష/కమలాపూర్: కమలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మక్క సారలమ్మ జాతర వైస్ చైర్మన్ మౌటం బాలాజీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, తౌటం రవీందర్, మాజీ చైర్మన్ అన్వార్ అశోక్, వార్డు మెంబర్లు మౌటం రమేష్, గంధసిరి బిక్షపతి, పోడేటి బిక్షపతి, వైనాల సాంబయ్య, మౌటం చిరంజీవి, కొలుగూరి కుమారస్వామి, మాట్ల రాజేష్ తదితరులు జాతర పరిసర ప్రాంతాలను సందర్శించి పనులను పర్యవేక్షించి భక్తుల సౌకర్యాల కొరకు తగు సూచనలు చేయనైనది. దాదాపు 20,000 మంది భక్తులు హజరయ్యే ఈ కమలాపూర్ సమ్మక్కసారలమ్మ జాతరకు సంబంధించిన భూముల విషయంలో ఎలాంటి లోపాయికారి ఒప్పందాలు లేకుండా, భూములను పరిరక్షించి భక్తులకు సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేసిన బోయిని శ్రీనివాస్

ప్రజాపక్షం/లింగాలఘణపురం : మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన, సీనియర్ కళాకారుడు కదారి శ్రీనివాస్ తండ్రి గత కొద్ది రోజుల క్రితం మృతిచెందగా, కాంగ్రెస్ పార్టీ, జనగామ జిల్లా సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిదతపల్లి పరుశరామ్, జనగామ జిల్లా సారధి అధ్యక్షులు, గట్టగల్ల సంజీవ, ఆంజనేయులు, రాములు, రామ నర్సయ్య, మేడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పల్లా పరామర్శలు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీతోపాటు పలు పార్టీల కుటుంబాలను శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని సాల్వాపూర్‌లో వెంకటేశ్ మృతిచెందగా, ఉప సర్పంచ్ కిష్టయ్య అక్క మృతిచెందగా, అదేవిధంగా పడమటి కేశవాపూర్ గ్రామ పంచాయితీ వాటర్‌మెన బాలనర్సయ్య మృతిచెందగా వారి కుటుంబాలకు భరోసా కల్పించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు రమణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఫిరోజ్, మాజీ అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కనకయ్యగౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు విజయ సోములు, శ్రీధర్‌గౌడ్, రవి, కళ్యాణి పరుశరాములు, ఆజాం, రాధ, నాయకులు తిరుపతిగౌడ్, శ్రీధర్‌గౌడ్, పోశయ్య, కుమార్, వెంకటయ్య, బిక్షపతి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాదె ఇన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: భారత్ బచావో నేత, సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య తల్లి మృతిచెందగా పలువురు ప్రముఖులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మండలంలోని సాగరం గ్రామంలో ఉన్న ఇన్నయ్య నివాసానికి శనివారం తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,వినోద్ చేరుకుని ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు కూడా నివాళులు అర్పించడం జరిగింది.

## హైదరాబాద్ బస్సు సర్వీసును పునరుద్ధరించండి



**ప్రజాపక్షం/గణపురం:** గతంలో పరకాల డిపో ఆధ్వర్యంలో నడిపిన హైదరాబాద్ బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరకాల డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం మేడారం మహా జాతర సందర్భంగా గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక డిపో ఏర్పాట్లను పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక శ్రీనివాసులు పలు సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మండల కేంద్రం నుండి ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసు లేదని గతంలో పరకాల డిపో బస్సు రాత్రి 9 గంటల అనంతరం హన్మకొండ నుండి బయలుదేరి పరకాల మీదుగా గణపురం నైట్ హాల్ట్ చేసేదని తెల్లవారుజామున 5 గంటలకు గణపురం నుండి హైదరాబాదు వెళ్లేదని ఆ బస్సు సర్వీసు రద్దు కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ దంపతులు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మేనేజర్ స్పందిస్తూ ఈ విషయం తమ దృష్టిలో ఉందని త్వరలో బస్సు సర్వీసును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. మేడారం సందర్భంగా సంత ఆవరణలో ఏర్పాటు చేసే తాత్కాలిక డిపో కోసం అన్ని సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ కు డిఎం విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దంపతులను ఆర్టీసీ డిఎం ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడిసిఆర్ మాణిక్యం మేడారం ఇంచార్జ్ బి.సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికలకు బహుజన సమాజ్ పార్టీ సిద్ధం

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మున్సిపాలిటీకి సంబంధించి 20 వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయగా బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ 20 వార్డులల్లో పోటీలో ఉంటూనే తప్పకుండా గెలుపుదిశగా ప్రచారం చేస్తామన్నారు. ములుగు ప్రజలకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మీద విశ్వాసం కోల్పోయారని, ప్రత్యామ్నాయంగా బహుజన్ సమాజ్ పార్టీ వైపు చూస్తున్నారని అదేవిధంగా ములుగులో మొదటి సారిగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ అగ్రవర్ణ పేదలు ప్రజా సంఘాల నాయకులు ఇప్పటికే బిఎస్పి ఏనుగు గుర్తు పైన పోటీ చేయాలని మమ్మల్ని సంప్రదించడం జరుగుతుందని పసులాది ముఖేష్ అన్నారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలలో 30 స్థానాలలో బిఎస్పి గెలుపొందిందని అదేవిధంగా గత నెలలో జరిగిన తెలంగాణ స్థానిక ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ 4 సర్పంచ్ స్థానాలు, 9 ఉప సర్పంచ్‌లు, 122 వార్డు మెంబర్లు గెలిచామన్నారు. అదేవిధంగా ములుగు మున్సిపల్ ఎన్నికలు బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి గెలుస్తుందని జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్ మీడియా సమక్షంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కలువల నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు కోగిలా అజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కాకి వేణు, సీనియర్ నాయకులు మైస సతీష్, జన్ను శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజనుల మహా కుంభమేలా శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర 2026 మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఇర్ప సుకన్యసునీల్ దొర మంత్రి సీతక్క. ఈవో వీరాస్వామి చేతులమీదుగా శనివారం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. మేడారం ట్రస్ట్ బోర్డు కన్నాయిగూడెం మండల డైరెక్టర్లు గా జనగాం గంగలక్ష్మి పోడెం రాణిలు మంత్రి వర్యులు సీతక్క మరియు కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, (సర్పంచ్) చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. కన్నాయిగూడెం మండల డైరెక్టరులుగా ప్రమాణస్వీకారం చేసిన గంగలక్ష్మి రాణి లను మండల అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గంగలక్ష్మి రాణిలు మాట్లాడుతు, మా డైరెక్టర్ ఎన్నికకు సాకరించిన మంత్రి సీతక్క. డీసీపీ అధ్యక్షులు పైడకుల అశోక్. చైర్మన్ ఇర్ప సుకన్య సునిల్, యువనేత సూర్య, మార్కెట్ కమిటీ ములుగు జిల్లా చైర్మన్ రేగా కళ్యాణి, మార్కెట్ కమిటీ మండల డైరెక్టర్ చేర్ప పగిడయ్య, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామ అధ్యక్షులకు యూత్ నాయకులకు మండల మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదములు, తెలియజేశారు. ప్రతీ ఒక్కరు శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మల జాతరకు ప్రతి వచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవార్లని దర్శనం చేసుకోవాలని మండల ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/మంగపేట:** యువతకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్తేజం కలుగుతాయని నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది కావాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శనివారం జిల్లా సరిహద్దు గ్రామాలైన మంగపేట మండలం అకినేపల్లి మల్లారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టీ కొత్తగూడెం గ్రామ సర్పంచ్ కనితి సుమలత అధ్యక్షతన జరిగిన యూత్ క్రీడల విజేతల బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, యువత క్రీడా పోటీలతో పాటు విద్యా ఉపాధి రంగాల్లో రాణించాలని సేవా మార్గం అనుసరించి పేదలకు అండగా నిలవాలని అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా అకినేపల్లి మల్లారం టీ కొత్తగూడెం యూత్ సభ్యులు యువతకు క్రీడలు నిర్వహించటం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించి యువత ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం క్రికెట్ షటిల్ ముగ్గుల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టీ కొత్తగూడెం గ్రామ సర్పంచ్ కనితి సుమలత, గ్రామ రైతు పాడి ఈశ్వర్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు పాడి హేమంత్ రెడ్డి, గాలి వేణు, చిట్టిమల్ల ప్రసాద్, బోడెంపూడి శివ, ప్రకాష్, గిద్ద వరుణ్, డబ్బుల ముత్యాలరావు, రాట్నాల నరేష్ రెడ్డి, రెండు గ్రామాల మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తాం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** గ్రామాభివృద్ధే ల్యంగా పనిచేస్తామని సర్పంచ్ మోతె నీలారాణి సాంబయ్య అన్నారు.శనివారం మండలంలోని ఎడపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా నీలా రాణి మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యల పరిశ్కారానికి కృషి చేస్తామని సానిటేషన్,త్రాగునీటి సమస్య,సంక్షేమ పథకాలపై దృషి సారించి అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తామని దీనికి అధికారులు సహాకారాలు అందించాలని అన్నారు.గ్రామంలోని ప్రతీ కుటుంబం అభివృద్ధిలోకి తేవడానికి గ్రామస్థులు,గ్రామ పంచాయితీ ఏకకాలంలో పని చేయాలని అన్నారు.అనంతరం మోడల్ గ్రామపంచాయితీగా ఎంపికై మహారాష్ట్రలోని పూణేలో శిక్షణ పొందిన సర్పంచ్ నీలారాణి సాంబయ్యను గ్రామస్థులు,శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేష్, జిపిఓ బౌతు రాజశేఖర్, లైన్‌మెన్ షౌకత్ అలి,పాఠశాల ప్రధానోపాద్యాయుడు శ్రీమంజరి, ఇంచార్జి ఫీల్డ్ అసిస్టెంట్ సల్ల రాజశేఖర్, ఉపాద్యాయుల సింధుప్రియ, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు కుమ్మరి జ్యోతి, భారతి, ఉప సర్పంచ్ గోగుల రాజముదుద్ల కృష్ణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వాన నష్టపోయిన రైతులకు పరిహారం ఏది

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా వ్యాప్తంగా 2025 రబి పంట సమయంలో కురిసిన వడగండ్ల వాన వల్ల జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఆదమరిచారు ఇంతవరకు ప్రభుత్వ సహాయం అందలేదు. వడగండ్ల వాన వలన నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని స్థానిక మంత్రి సీతక్క హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు హామీ కలగానే మిగిలింది తప్ప కార్యరూపం దాల్చలేదు. రైతులను ఆదుకోలేదు. మంగపేట మండల వ్యాప్తంగా రబి సమయంలో వరి మరియు మొక్క జొన్న పంట వేసిన రైతులందరూ పంట 90 శాతం నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోయారు. అయితే సంబంధిత అధికారులు పంట నష్టపరిహార సర్వేలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది మంగపేట మండలంలోని మొట్లగూడంకు చెందిన యాలం నరసింహారావు అనే రైతు కౌలుకు పొలం తీసుకొని 18 ఎకరాలు సాగు చేసి రాళ్ల వర్షానికి పంట పూర్తిగా నష్టపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని తనువు చాలించాడు. అయినా ఇంతవరకు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఎలాంటి సహాయం లేదు చర్యలు చేపట్టలేదు. మోట్లగూడెం గ్రామస్తులు వారి కుటుంబంలో ఎవరికైనా ఒకరికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రైతుల పక్షాన గొంతు విప్పడానికి, ప్రశ్నించడానికి, ప్రజా పోరాటాలు చేయడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. రైతులకు నష్టం వాటిల్లితే రైతులను పెద్ద ఎత్తున కూడగట్టి ప్రజా పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ఇకనైనా రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎంబటి నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లారీ ఓనర్స్ సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలో లారీ ఓనర్స్ సంఘం గౌరవ అధ్యక్షుడు వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి ధ్యక్షతన శనివారం లారీ ఓనర్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఓడేటి భరత్ రెడ్డి పాధ్యక్షుడు రత్నం సాయి కిరణ్,కార్యదర్శి చేకుర్తి వెంకటేష్,కోశాధికారిగా వెన్నపురెడ్డి దేవేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు భరత్ రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కార్యవర్గంతో కలిసి వారి సూచనలు సలహాల మేరకు సమస్యల సరివ్కారానికి నిరంతరం కట్టుబడి పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ చిటికేసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు

**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలంలోని గర్మిళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు శనివారం ఆరైవ్అలివ్ లో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు ఎస్ఐ దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించడం,జీబ్రా క్రాసింగ్ నియమాలను ఫాలో అవ్వడం ,అధిక వేగంతో దూసుకెల్లడం లాంటివి చేయవద్దని తెలిపారు.అనంతరం విద్యార్థులకు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలిచిన విధ్యార్థులకు బహుమతులను అందజేశారు. వ్యాసరచన పోటీలలో పాల్గోన్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులను అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## హలో ఉద్యమ కళాకారుడా.. చలో ఇందిరా పార్క్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో (టిఎస్ఎస్) ఉద్యోగాల సాధనకై ఈనెల జనవరి 20న ఇందిరా పార్కు ధర్నా చౌక్ హైదరాబాదులో తలపెట్టిన తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమ కళాకారుల పోరు దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమ కళాకారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ సాధించుకున్నాం. ఈ ప్రజా ప్రభుత్వంలో సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20వ తేదీన తలపెట్టిన పోరు దీక్షను విజయవంతం చేయాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఉద్యమ కళాకారులందరూ మరియు 33 జిల్లాల కళాకారులందరూ ఈ పోరు దీక్షలో పాల్గొనాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు సెగ్గెం శ్రావణ్, ఏ.రాజేష్, జె.రాజా సదవాల్, ఎం.మధుకర్, ఈ.సమ్మరాజ్, జి.రాజశేఖర్, కొనుకుంట్ల సంధ్యారాణి, తిక్క నిర్మల, జె.రాజేశ్వరి, పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యలపై చర్చించి క్యాబినెట్‌లో ఆమోదం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత మొట్టమొదటి సారిగా రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ సమ్మక్క, సారలమ్మల యుద్ధ భూమి సన్నిధిలో ఏర్పాటుచేయడం చాలా సంతోషం ప్రభుత్వానికి ఆదివాసీల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని తుడుం దెబ్బ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు ఆగబోయిన రవి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టి క్యాబినెట్‌లో ఆదివాసీల సమస్యలకు, డిమాండ్లకు పరిష్కారం చూపాలని, మేడారం జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని ఎస్టి జాబితా నుండి లంబాడాలను తొలగించాలని, మేడారం జాతరకు 3 రోజులు సెలవులు ప్రకటించాలని, జివో నెంబర్ 3ను పునరుద్దరణ చేయాలని, లేదా ఆ స్థానంలో కొత్త జివో తీసుకువచ్చి చట్టం చేసి ఏజెన్సీ ఆదివాసీ నిరుద్యోగ యువతకు 100 శాతం ఉద్యోగాల కల్పన జరిగే విధంగా రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఎంఎల్ఏలు ఆయా నియోజకవర్గంలోని సమస్యలపై మాట్లాడకపోవడం విచారంగా ఉందని కేవలం వెడ్మ బొజ్జు దాదా మాత్రమే ఆదివాసీగా ఉం డడం చాలా సంతోషకరమని మిగతావారు కాకుండా ఉండడం బా ధాకరమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ తెలిపింది.

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన జెండా ఎగరవేస్తాం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీపై జనసేన పార్టీ జెండాను ఎగరవేస్తామని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెల్తూరి నగేశ్ అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగేశ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తీసుకెళ్లడానికి నిరంతరం పని చేస్తానని చెప్పారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 16వార్డుల్లో జనసేన పార్టీ పక్షాన బరిలో ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ నాయకులు గాడిపెల్లి సంతోశ్, మహేందర్, లక్ష్మణ్, సాయిరాం, సునీల్, యోగేశ్, నగేశ్, అజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాగి తిరుమలాచారి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాగి తిరుమలాచారి దీనస్థితిని చూసి నవ యుగ యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాశ్‌గౌడ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా స్పందించిన దాతలు, గ్రామస్తులు ముందుకొచ్చి తమ వంతు సమకూర్చిన రూ.32వేల నగదును శనివారం గ్రామ సర్పంచ్ ముద్దం సునీతా వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, షాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలాచారి అకాల మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నవ యుగ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/హనుమకొండ :** గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్‌లతో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగ పాఠం తయారు చేసేందుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు జనరేటర్ ఏర్పాటు, మున్సిపల్ శాఖచే విద్యుదీకరణ, త్రాగునీరు, శానిటేషన్, ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవి, రమేష్, జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మి రమాకాంత్, విద్య, వైద్య, విద్యుత్, పోలీసు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తూ ప్రభుత్వ జాతరగా గుర్తించాలని పిఆర్టియూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్,పసుల శంకర్ డిమాండ్ చేసారు.శనివారం మండలకేంద్రం లోని విద్యావనరుల కేంద్రంలో పీఆర్టియూ తెలంగాణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏల్కటి శరత్,కురుసం అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనీల్ కుమార్ చేతు మీదుగా పిఆర్టియూ తెలంగాణా 2026 క్యాలెండర్ ఆవిశ్కరించారు.అనంరతం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతర అయిన మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తూ ప్రభుత్వ జాతరగా గుర్తించి ఉపాధ్యాయులు తమ కుటుంబాలతో జాతరకు హజరయ్యేలా మూడురోజులు సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా గత కాలంలో ఇచ్చినటువంటి కరువు భత్యం బకాయిలు సిసిఎస్ ఖాతాలో జమకాలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా ఉపాధ్యయులకు ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఉద్యోగుల భాధను అర్థం చేసుకుని పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని,మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మిగిలిన డిఏ ప్రకటించి పిఆర్సీని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు దావు రమేష్, జిల్లా సోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రత్న తిరుపతి రెడ్డి, సర్వత్ సుల్తానా రాజి రెడ్డి, మధు, దేవేందర్, సమ్మయ్య, వీరేశం, రాజయ్య, సారయ్య, తిరుపతి రెడ్డి, ఒలిపాష, రాజ్‌కుమార్, రామచంద్రమూర్తి,కోటేశ్వర్, మహేష్, మనోజ్, శ్రీనివాస్, నరేష్, కిషన్, ప్రసూన, షాజహాన్‌న్, హస్మత్, అంజనేయులు, కవిత, దీపిక, కవిత, వసుధప్రియ, తదితరులుపాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఆర్టీసీలో పని చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు ఆర్టీసీ సంస్థ ఇవ్వాల్సిన పాత బకాయిలను చెల్లించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గూడెల్లి రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి పంజాల వెంకన్నగౌడ్‌లు కోరారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు శనివారం ఆర్టీసీ డిపో ముందు నిరసన చేపట్టి డిపో మేనేజర్ పద్మావతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డిపోలో వివిధ హోదాలో పని చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాదునందించిన ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రిటైర్డ్ అయిన తరువాత 2017 నుండి రావాల్సిన ఆర్‌పీఎస్ ఏరియర్స్ ఇప్పటి వరకు రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఈ నెల 21లోపు బకాయిలను సాధన కోసం బస్సు భవన్ వద్ద బైఠాయింపు కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ట్రెజరర్ కె.వి.స్వామి, ఏడీసీ కె.ఎల్లయ్య, ప్రభాకర్, విశ్రాంత ఉద్యోగులు బీవి భద్రయ్య, ఎంవీఎం రావు, ఏఎస్‌రెడ్డి, శంకర్, కెవి.రెడ్డి, పుల్లయ్య, రమేశ్, 70మంది ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు, నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**ప్రజాపక్షం/గణపురం:** పేదలు, నిరుపేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఉదయం భూపాలపల్లి మంజూరు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మరియు గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 77 మంది లబ్ధిదారులకు రూ.22,59,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడుతూ పేదలు, నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల కష్టాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మేడారం జాతర ఉత్సవ కమిటీలో గిరిజనులనే నియమించాలి



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మల మహా జాతర ఆసియా ఖండంలోని అతిపెద్ద ఆదివాసీల మహా జాతర కు రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్లు ఖర్చుపెట్టి ఆదివాసుల సంసృతి సంప్రదాయం ఆదివాసి మూలాలను మూడవ గొట్టు నుండి ఏడవ గొట్టు కు సంబంధించిన ఇంటి పేర్లతో దేవరలు వేల్పులు ఇలవేల్పులు డలు గుడ్డలు దేవర కర్రలు ఆదివాసిల లిపి ఆదివాసీల జీవన విధానం జీవన శైలి మొత్తం కోయ సమాజానికి సంబంధించిన మూలాలన్నీ మేడారం ప్రాంగణంలో అడుగు పెట్టగానే ఆదివాసీల సంసృతి సంప్రదాయం ఉట్టిపడేలాగా తీర్చిదిద్దిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీ వనితల పేరుతో మహిళలకే పెద్దపీట వేయాలనుకున్నప్పుడు మేడారం సమ్మక్క సారలమ్మల మహా జాతరకు ఉత్సవ కమిటీ ని పూర్తిగా ఆదివాసి మహిళల నే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనియెడల ఉత్సవ కమిటీ లో ఉన్న గిరిజనేతరులు లంబాడీ మహిళ డైరెక్టర్ లను అడ్డుకుంటాం ఆదివారం మేడారం లో జరగబోయే సభను ఆదివాసి సంఘాల అన్ని కలిసి అడ్డుకుంటాం ధర్నాలు రాస్తారోకోలు చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ, రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, ఉపాధ్యక్షులు తోలేం నరసింహారావు, ఆక తిరుమల రావు, చీమల నాగభూషణం, కొమరం రవి కుమార్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్‌లు స్పాన్సర్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** హమహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో వార్డు సభ్యులు మారవేని రాజయ్య,మారవేనని మౌనిక రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్‌లు స్పాన్సర్ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణక్రీడాకారులను ప్రోత్సహించడానికి తమవంతు సహాయంగా టీషర్ట్‌లు అందజేసినట్లు తెలిపారు.క్రీడాకారులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి పేరు తేవాలని ఆకాంక్షించారు.అనంతరం క్రీడాకారులు మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి కలిగిన తమకు గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహాయ సహాకారాలు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పోచన్నపేట గ్రామంలో శనివారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్ ప్రతిమ, కార్యదర్శి సుచరిత ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం హరిశంకర్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, సత్తయ్య, దయామణి, లావణ్య, అపర్ణ, సుందరయ్య, యాదగిరి, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది. అనంతరం రవీందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ, ముక్తభారత్ చట్టాలు, ఫోక్సో, సుప్రీంకోర్టు టోల్ నంబర్, తదితర చట్టాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా "ఎస్టీ మహిళ"కే పట్టం

**కేసముద్రం/ప్రజాపక్షం:** కేసముద్రం మున్సిపాలిటీలోని 16 వార్డులకు శనివారం అధికారులు రిజర్వేషన్‌లను ఖరారు చేశారు. మొత్తం 16 వార్డులలో 8 వార్డులు మహిళలకు కేటాయిస్తూ చైర్‌పర్సన్‌గా ఎస్టీ మహిళకు రిజర్వేషన్ కల్పించారు. దీంతో కొత్తగా ఏర్పడిన కేసముద్రం తొలి చైర్‌పర్సన్‌గా ఎస్టీ మహిళ బాధ్యతలు చేపట్టనుంది. అధికారులు ఖరారు చేసిన రిజర్వేషన్‌లు క్రింది విధంగా ఉన్నాయి. 3వ వార్డులు ఎస్టీ జనరల్, 15వ వార్డు ఎస్టీ మహిళ, 4వ వార్డు ఎస్సీ జనరల్ కాగా 8వ వార్డు ఎస్సీ మహిళ, 6వ, 12వ వార్డులు బిసి జనరల్, 10వ వార్డు బిసి మహిళ, 1వ, 5వ, 9వ, 13వ, 16వ వార్డులు జనరల్ మహిళ, 7వ, 11వ, 14వ వార్డులు జనరల్‌గా నిర్ణయించారు. ఇన్నాళ్లుగా ఎదురు చూస్తున్న ఆశావాహుల నిరీక్షణ ఫలించింది. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అమీతుమీకి ఆశావహ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

## నాంచారిమడూరు గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ధర్నా

**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని నాంచారిమడూరు గ్రామంను ప్రత్యేక మండలంగా ప్రకటించాలని గ్రామంలోని యువకులు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. నాంచారిమడూరు గ్రామం మండలానికి అన్ని అర్హతలు కలిగి ఉందని, టీజీజీవీపీ బ్యాంకు పరిధిలో 14 గ్రామాలు, తండా గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ఈ గ్రామాలన్నింటిని కలిపి మండలంగా ప్రకటించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్న నాంచారిమడూరు గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ప్రకటించాలని గ్రామ ప్రజలు, యువత, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారులు, మహిళా సంఘాలు జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నూతన సాధన కమిటీ అధ్యక్షులు ఆకుతోట యాకన్న, ఉపాధ్యక్షులు గుంటుక కుమారస్వామి, మంచి సుమన్, కర్ర విజయ్‌కుమార్, దానం బుచ్చయ్య, అధికార ప్రతినిధులు ఇమ్మడి రమేశ్, సోమన్న, శ్రీనివాస్, యాకమల్లు, వీరన్న, శ్రీనాథ్, కార్యవర్గ సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

-బొప్పాపూర్ సర్పంచ్ భానుప్రసాద్

ప్రజాపక్షం/దుబ్బాక : గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ భానుప్రసాద్ అన్నారు. అక్బర్‌పేటభూంపల్లి ఎంపిడివో, ఎంపివో కలిసి గ్రామంలో నూతనంగా చేపట్టావల్సిన పనులపై క్షేత్ర స్థాయిలో శనివారం పరిశీలించారు. గ్రామంలో మురికి కాల్వల నిర్మాణం, నర్సరీ నిర్మాణా పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు.

## మిత్రునికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/ఖిలావరంగల్ : వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ ఆరెల్లి బుచ్చయ్య పాఠశాలలో 1986...1987 ఎస్‌ఎస్‌సి బ్యాచ్ చదువుకున్న తోటి మిత్రుడు వంగ రాజేశ్వర్ క్యాన్సర్ బారిన పడి మరణించగా దశ దినకర్మ రోజు 30 మంది క్లాస్‌మేట్స్ వారికి తోచిన ఆర్థికసాయాన్ని వారి భార్య కుటుంబ సభ్యులకు రూ.34వేల 500 అందించి వారి కుటుంబ సభ్యులు కుల పెద్దల సమక్షంలో వారి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్టు చంద్రమౌళి, పెద్దోజు రఘు, దేనబోయిన రవి యాదవ్, సంఘ కుమార్ యాదవ్, బిరుదరాజు, మాధవ రాజు, మైదం అశోకుడు, కరుణాకర్, అశోక్, రామకృష్ణ, గన్నారపు భాస్కర్ పాల్గొన్నారు.

## పులి సంచారంతో భయాందోళనలు



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ : మండలంలో రోజకొక గ్రామంలో పులి సంచరించినట్లుగా పాద ముద్రలు కన్పించడంతో గ్రామస్థులు బయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం తిగుల్ గ్రామ సమీపంలో పులి పాదముద్రలు కనుగొనగా శనివారం మండలంలోని దౌలాపూర్ పంట పోలాలలో పులి పాదముద్రలు కన్పించడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పులి పాదముద్రలు గమనించిన గ్రామస్థులు ఆటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా ఫారెస్టు రేంజ్ అధికారి మల్లేశం పులి సంచరించిన ప్రదేశంలో పులి పాద ముద్రలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా మండలంలో పులి సంచరిస్తున్నట్లుగా ఆయా గ్రామాల ప్రజలు సమాచారం అందించినట్లు తెలిపారు. అయితే రాత్రి వేళలో ఎవరు వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. ఎక్కడైన పశువులపై దాడులు జరిగినట్లు తెలిస్తే వెంటనే ఆటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# దోచుకోవడానికే ఎన్నికల్లో ప్రలోభాలు




ప్రజాపక్షం/ నర్సంపేట : ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిన పార్టీలను మున్సిపల్ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మాదన్నపేటలో ఎంసిపిఐ(యు) ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వ యంత్రాంగం మాదన్నపేట, మహేశ్వరం, రాజపల్లె, నాగుర్లపల్లె, పర్వనాయక్ తండా తదితర గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసి ఆయా గ్రామాల అభివృద్ధిని నీరుగార్చారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో జనాభా పెరుగుతుండగా కనీస సౌకర్యాలు ఉపాధి తగ్గిపోతున్నాయని కానీ ఎన్నికలు రాగానే పాలక పార్టీలు విపరీతంగా డబ్బు, మద్యం ఇతర ప్రలోభాలతో గెలిచి మరింత దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, పట్టణ ఓటర్లు ప్రజలు అప్రమత్తం కావాలని లేకపోతే అనేక ఇబ్బందులకు గురవుతామని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎంసిపిఐ(యు) కలిసి వచ్చే వామపక్ష కమ్యూనిస్టు పార్టీలను సామాజిక శక్తులను కలుపుకొని పోటీ చేస్తుందని, ఓట్లు సీట్లు అధికారం లక్ష్యం కాకుండా రాజకీయ విలువలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నికలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, నాయకులు కేశెట్టి శ్రీను, గుర్రం రవి, కందికొండ సాంబయ్య, వక్కల రాజమౌళి పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా జాగృతి



ప్రజాపక్షం/గజ్వేల్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా జాగృతి ఎదుగుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశా రు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో అవినీతి, అక్రమాలు యదేచ్ఛగా కొనసాగుతుండగా, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినట్లు విమర్శించారు. పార్టీలో ముఖ్య నేతలుగా ఎదిగిన కొందరు అందినంత దోచుకుని కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించినట్లు ఆరోపించారు. అలాగే గత ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందగా, ప్రజా కోర్టులో చర్యలు ఎండగడుతూ చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి సత్తా చాటనుండగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తమ పార్టీ దీటుగా రూపుదిద్దుకోనున్నట్లు చెప్పారు. అయితే 42 శాతం రిజర్వేషన్ పేరుతో బీసీలకు కాంగ్రెస్ ద్రోహం తలపెట్టగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ను చైతన్యం చేస్తామని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని, రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు తగిన బడ్జెట్ కేటాయించడంతో పాటు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కవితతో లబ్ధి పొందిన వారే ప్రస్తుతం ఆమెను విమర్శిస్తుండడం సిగ్గుచేటని వివరించారు.

## జనరల్ స్థానాల్లో బిసిలు పోటీ చేసి సత్తా చాటాలి



ప్రజాపక్షం/వరంగల్ : రాష్ట్రంలో జరగనున్న మున్సిపాలిటీల, కార్పోరేషన్ ల ఎన్నికలలో జనరల్ స్థానాలన్నింటిలో బిసిలు పోటీ చేసి తమ సత్తా చాటాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తరవాతనే ఎన్నికలు జరుపుతామని పదేపదే ప్రకటించిన ముఖ్యమంత్రి రిజర్వేషన్స్ పెంచకుండానే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి బిసిలను వంచించాడని, అదే పద్ధతిలో మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిసిలకు దగా చేస్తున్నాడన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బిసిలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి 50శాతం పైగా విజయం సాధించడం బిసిలలో పెరిగిన చైతన్యానికి నిదర్శమన్నారు. 10కార్పోరేషన్లకు, 121 మున్సిపాలిటీలకు వచ్చే వారం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి, ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం సిద్ధమై రిజర్వేషన్లు ప్రకటించిందని, ఇందులో బిసిలకు తీరని అన్యాయమే చేసిందన్నారు. చైతన్యవంతులైన బిసిలు ఈ ఎన్నికలలో జనరల్ స్థానాలలో పోటీ చేసీ అత్యధిక స్థానాల్లో విజయాలు సాధించేందుకు సర్వశక్తులు ఒడ్డి కృషి చేయాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలోనున్న బిజెపి, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ బిసిలను దగా చేస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బిసి ఉద్యమాల వలన బిసిలలో చైతన్యం వెల్లి విరుస్తున్నదని, ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి బిసి వ్యతిరేకపార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

ప్రజాపక్షం/రాయపర్తి : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం అని ఎస్ఈ గౌతమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నా రు. విద్యుత్ వినియోగదారులు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ దానయ్య, శ్రీధర్, సబ్ ఇంజనీర్ విక్రమ్, రవీందర్, సారయ్య, రవి, రవీందర్, ప్రభాకర్, పాల్గొన్నారు.

## నెక్కొండలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు



ప్రజాపక్షం/నెక్కొండ : వరంగల్ సిపి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా నెక్కొండలోని టిఎస్ఆర్‌జెసి జూనియర్ కాలేజీలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రంగోలి పోటీలు, రోడ్డు భద్రత అంశంపై ఎస్సె రైటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాలేజీకి చెందిన ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులు, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నెక్కొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రంగోలిలో ప్రథమ బహుమతి, ఎస్సె రైటింగ్‌లో ప్రథమ బహుమతులను అందజేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నీలం సాయికుమార్ తెలిపారు. ఆక్సివిజన్ లేజర్ కంటి ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో శనివారం పాలాట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ కంటి సమస్యలను వైద్యులకు వివరించి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వాటికి సంబంధించిన మందులను సర్పంచ్ నీలం సాయికుమార్, నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి మహేష్, వార్డు సభ్యులు సంతోష్, వెంకటేష్, మంజుల, మధు, శ్రీనివాస్, నాయకులు పద్మయ్య, పాండు గౌడ్, యాదగిరి, సురేందర్, ప్రవీణ్, శివ, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ప్రకటించాలి



ప్రజాపక్షం/పాపన్నపేట : ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ప్రకటించాలని, బకాయి ఉన్న డిఏ లను సైతం ఇవ్వాలని తపస్ మండల శాఖ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ అధ్యక్షులు మంగ నర్సింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. అలాగే హెల్త్ కార్డులు సైతం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మహిళ మండల ఉపాధ్యక్షురాలు పద్మ, పాపన్నపేట కాంప్లెక్స్ కన్వీనర్ గుజ్జరి శ్రీహరి, కుర్తివాడ కాంప్లెక్స్ కన్వీనర్ ఈగ శ్రీనివాస్, జిల్లా నాయకులు వడ్ల ప్రవీణ్ కుమార్, గిర్ని అంజాగౌడ్, బట్టు నాగరాజు, పల్లె ప్రవీణ్, సోమ రవికాంత్, పిల్లి యాదయ్య, పోల్కంపేట రమేష్, నింగప్ప, కృష్ణ కాంత్, లక్ష్మి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** మున్సిఫల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల లో భాగంగా జిల్లాలోని అందోల్, జోగిపేట, గడ్డపోతారం , గుమ్మడిదల ,ఇంద్రేశం, ఇస్నాపూర్ ,జిన్నారం, కోహిర్, నారాయణఖేడ్ ,సదాశివపేట, సంగారెడ్డి , జహీరాబాద్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్‌లు ఖారారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ మాధురి ఇంచార్జీ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్లు ఖారారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలోని సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు అందోల్ ,జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు ,గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు ,గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు, ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు ,ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు , నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డు స్థానాలకు కోసం ఎస్సి (మహిళా) ఎస్‌టీ (మహిళా) ,బిసి (మహిళా) అన్ రిజర్వ్డ్ (మహిళా ) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధలను అనుసరిస్తూ ఖరారు చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కెటగిరి కి 1 వార్డు కేటాయించబడగా ఎస్సి జనరల్ కెటగిరీ 3 వార్డులు ,ఎస్సి మహిళా కేటగిరికి 2 వార్డులు ఖరారయాయని అడిషనల కలెక్టర్ మాదూరి తెలిపారు. అదే విధంగా బీసీ జనరల్‌కు 7 వార్డులు ,బీసీ మహిళా కేటగిరికి 2 వార్డులు ఖారారయ్యాని ,అన్ రిజర్వుడు జనరల్ జనరల్ కేటగిరికి 8 , అన్‌రిజర్వుడు (మహిళా) కెటగిరికి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరికి ఒక వార్డు ఖారారు కాగా ఎస్సి జనరల్ 2వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బిసి జనరల్ కు 7 వార్డులు బీసీ మహిళా కేటగిరికి 6 వార్డులు రిజర్స్ అయ్యాయని ,అన్ రిజర్వుడు కేటగిరికి ( మహిళా ) 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. సదాశివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరికి ఒక వార్డు కాగా ఎస్సి జనరల్ కెటగిరికి ఒక వార్డు, ఎస్సి మహిళా కేటగిరికి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బిసి జనరల్ కు 5 వార్డులు బిసి మహిళా కేటగిరికి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని ,అన్ రిజర్వుడు కేటగిరికి 6, అన్‌రిజర్వ్డ్ మహిళా కేటగిరికి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరికి ఒక వార్డు కాగా ఎస్పీ జనరల్ కేటగిరికి రెండు వార్డులు,ఎస్సి మహిళా కేటగిరికి ఒక వార్డు కేటాయించబడిందదని తెలిపారు. బిసి జనరల్ కు వార్డులు బిసి మహిళా కేటగిరికి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని ,అన్ రిజర్వుడు కేటగిరికి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరికి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరికి ఒక వార్డు ఖరారు కాగా ఎస్పీ కాగా ఎస్సి జనరల్ కేటగిరికి ఒక వార్డు ,ఎస్సి మహిళా కేటగిరికి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బిసి జనరల్ కు 2 వార్డులు ,బిసి మహిళా కేటగిరికి 2 వార్డులు,రిజర్వ్ అయ్యాయని అన్ రిజర్వుడు కేటగిరికి 4 అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరికి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపాలీటీలో ఎస్టీ జనరల్ కేటగిరికి ఒక వార్డు కాగాఎస్సి జనరల్ కేటగిరికి 2 వార్డులు ,ఎస్సి మహిళా కేటగిరికి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బిసీ జనరల్ కు 4 వార్డులు, బిసి మహిళా కేటగిరికి 4 వార్డులు రిజర్వ్ అయాయ్యని అన్ రిజర్వుడు కేటగిరికి 5 ,అన్ రిజర్వుడు కేటగిరికి (మహిళా) కేటగిరికి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరికి ఒక వార్డు ఖరారు కాగా ఎస్సి జనరల్ కేటగిరికి మూడు వార్డులు ఎస్సి మహిళా కేటగిరికి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు బిసి జనరల్ కు 2 వార్డులు బిసి మహిళా కేటగిరికి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని ,అన్ రిజర్వుడు కేటగిరికి 3, అన్ రిజర్వుడు (మహిళా ) కేటగిరికి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో ఎస్సి ,ఎస్టీ,బిసి అన్‌రిజర్వ్డ్ కేటగిరిలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిబందనల ప్రకారం ఖారారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళాలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల ఖరారు. ప్రక్రియలో జెడ్పీసీఈఓ జానకి రెడ్డి, మున్సిఫల్‌కమీషనర్లు ,కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నాగరాజును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దగోని నాగరాజును శనివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, రెంటాలా గోవర్ధన్‌రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, భూక్య సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, రాయపర్తి గ్రామ ఉప సర్పంచ్ మచ్చ రమేష్, చెడుపాక వెంకట్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం డివైడర్ ఢీకొని మృతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అతివేగంతో డివైడర్ కు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం ఉదయం ఏడు గంటలకు 161 జాతీయ రహదారి పై ముస్లాపూర్ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం హుస్నాపూర్ గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి వయస్సు 30 గా గుర్తించారు. హైదరాబాదులో కెపిహెచ్బి లో ఉంటూ పే టీం లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటున్నాడు. పండుగ కోసం అని తన స్నేహితుని కారు TS 08KC 3496 ఇంటికి వచ్చి పండగ అయిన తర్వాత తిరిగి ప్రయాణమై హైదరాబాద్ కు వెళ్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు అల్లాదుర్గం పోలీసులు తెలిపారు. మృతుని తండ్రి హనుమంత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ గాలయ్య తెలిపారు.

## మున్సిపాల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ సరైన గుణపాఠం చెప్పాలని, బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని మహేశ్వరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నేతలతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం గ్రామం నర్సంపేట మున్సిపాలిటీలో కలిసిన అనంతరం మహేశ్వరం గ్రామాన్ని మూడు వార్డులుగా విభజించారని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో మహేశ్వరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విజయ అవకాశాలపై గ్రామా నాయకులతో చర్చించడం జరిగిందన్నారు. మహేశ్వర గ్రామంలో బిఆర్ఎస్ బలంగా ఉందని మూడు వార్డులలో తప్పక విజయం సాధిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారన్నారు. మహేశ్వరం గ్రామాన్ని బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందిదన్నారు. హామీలను హామలుచేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలకు నమ్మకంపోయిందని, మళ్ళీ రాబోయే మన ప్రభుత్వంలో మరింత అబివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు, మండలనాయకులు, నియోజకవర్గ యూత్ నాయకులు, గ్రామా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆరైప్.. ఆలైప్ -2026 కార్యక్రమంలో రోడ్డు భద్రతపై అవగాహన



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** ఆరైప్ అలైఫ్ 2026 కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను ఘననీయంగ తగ్గించి ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే అరైప్ .. అలైప్ 2026 అని ఎస్పీ తెలిపారు. ఈ ఉద్యమంలోభాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లో రోడ్డు భద్రతా అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన , పోటీలు నిర్వహించడం జరిగిందని ,ఈ పోటీలో వివిధ పాఠశాలలు ,కళాశాలలు విద్యార్థులు ఉత్సాహంకగా పాల్గొన రోడ్డు భద్రత ట్రాపిక నిబందనలను ప్రాధాన్యత ప్రమాదాల నివారణ వంటి అంశాలపై వ్యాసాలు (,వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా ప్రతాలు, బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఆ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులే భవిష్యత బాద్యతాయుత పౌరులు అని చిన్న వయసు నుంచే ట్రాపిక్ నియమాలపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు విధిగా ట్రాపిక్ నిబందనలు పాటించి హెల్మెట్,సీట్ ,బెల్ట్ ధరించవాల్సిందిగా సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపరాదని, మద్యం మత్తులో ఏకాగ్రత్తను కోల్పోయి ప్రమాదాలకు దారితీయవచ్చునన్నారు. ఈ కార్యక్రమలద్వారా ప్రజల్లో ముఖ్యంగా యువతలో రోడ్డు భద్రతాపై బాద్యతా భావం పెరుగుతుందని జిల్లా ఎస్సి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజాపక్షం'



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**ప్రజల కోసం ప్రతిక్షణం పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజాపక్షం పత్రిక పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు కళ్ళకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, నవీన ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ సత్యనారాయణ లు అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తన క్యాంపు కార్యాలయంలో బిజెపి నాయకులు కుమ్మరి నాగరాజు, శివరాంలతో కలిసి ప్రజాపక్షం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రజాపక్షం పత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ యాదవ్, నేతికుంట సత్యనారాయణ, వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలి కుమార్, వెంకన్న తల్లి నాలి సుగుణమ్మ, కోలన్‌పల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి జగన్నాధం, వంగాల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు, సర్పంచ్‌లు పెద్దగోని నాగరాజు, వంగాల ఎల్లమ్మ యాకయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, భూక్య సమ్మయ్య, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, రాయపర్తి టౌన్ ఉప సర్పంచ్ మచ్చ రమేష్, భాస్కర్, చెడుపాక వెంకట్, నేతావత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు

## ఎంజిఎం ఆసుపత్రిలో వృద్ధులకు మెరుగైన సేవలు అందించాలి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో వృద్ధుల ఓపిలో వైద్యం కోసం వచ్చే వృద్ధులకు అన్ని రకాల వైద్య సేవలు ఒకే దగ్గర అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి తెలిపారు. శనివారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు ఆసుపత్రి సూపరింటిండెంట్‌ను కలిసి ఓసి విభాగంలో వృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలను పెంచాలని, వృద్ధుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా ఉండేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేయగా సూపరింటిండెంట్ స్పందిస్తూ ఇకపై వృద్ధులకు జనరల్ మెడిసిన్‌తో పాటు జనరల్ సర్జన్, ఆర్థో వైద్య సేవలు ఒకే దగ్గర అందించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటిండెంట్‌ను వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్, వారణాసి శ్రీకాంత్, కృష్ణమాచారి, విఆర్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పొదిల సమ్మక్క కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు సానుభూతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన పొదిల సుభాష్, పొదిల కుమారస్వామి, పొదిల సురేష్ తల్లి పొదిల సమ్మక్క దశదిన కార్యక్రమం సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.8వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చంద్రుగొండ గ్రామ సర్పంచ్ బక్కి కవిత అశోక్, గ్రామ ఉప సర్పంచ్ బుద్దె సంపత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కష్టకాలంలో పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిని సన్మానించిన క్రీడాకారులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో మూడు రోజులుగా క్రీడలను విజయవంతంగా నడిపి క్రీడాకారులకు క్రీడలను చూడడానికి వచ్చిన వారందరికీ భోజన సదుపాయం కల్పించిన మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సూర రాములును క్రీడాకారులు గ్రామస్తులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన మంచి పనులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** మనిషి భౌతికంగా లేకున్న వారు చేసిన మంచి పనులు, సేవలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్‌హుస్సేన్ అన్నారు. స్థానిక వైశ్యభవన్‌లో జరిగిన ప్రముఖ వ్యాపారవేత్త కొడ్తివాడ బుచ్చి రాములు సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా వ్యాపారవేత్త బుచ్చన్న సేవలను కొనియాడారు. బుచ్చన్న మంచి స్నేహశీలి అని..అందరితో కలుపుగోలుపుగా మెలిగాడరన్నారు. నిరుపేదల అభివృద్ధికి మంచి సహాకారం అందించినట్లు తెలిపారు. పలువురు వక్తల ప్రసంగించి బుచ్చన్న సేవలను కొనియాడారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వంగ రాంచంద్రా రెడ్డి. నెలమల్లి సికిందర్, కుంకుమ శ్రీనివాస్,చీకోటి మధుసూదన్. కాచం కాశీనాథ్. ఐత బాలరాజేశం, పొడిశెట్టి సత్తయ్య. రమేశ్, కూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్..ఎఫ్ఎస్‌సిఎస్ ఉద్యోగుల 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లాలో పిఏసిఎస్...ఎఫ్ఎస్‌సిఎస్ ను జిల్లా సహకార అధికారి (డిసిఓ) ఎం నీరజ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సేవలు సహకార రంగానికి ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు మోడెం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల సురేష్, కోశాధికారి రాచమల్ల రమణాచారి, కార్యదర్శులు ప్రదీప్, దామోదర్, మురళి, సదాశివుడు, క్రాంతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా ఈగ వెంకటేశ్వర్లు, రవికిరణ్, రాజు, సోమశేఖర్, మేఘనలు హాజరయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఎస్ఎఫ్-2026 కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్



**ప్రజాపక్షం / సంగారెడ్డి:**రాష్ట్రం జిల్లా ప్రతిష్టతను ఇనుమడింప చేసేలా సౌత్ ఇండియా సైన్స్ పెయిర్ 2026 నిర్వహణకు అన్ని విదాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబందిత అధికారులకు సూచించారు. ఈ నెల 19 నుంచి రామచంద్రపురం మండలం కోల్లూరు లోని గాడియం ఇంటర్వేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ పెయిర్ 2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్బంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ పెయిర్‌కు సంబందించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగ తనిఖీ చేశారు. ప్రధానంగా ఎంట్రెన్స్ ఏగ్జిట్ మార్గాలు ,సూచికబోర్డులు, ఏర్పాటు విద్యుత్ కనెక్షన్లు భద్రతా చర్యలు వసతి సౌకర్యాలు,పారిశుద్ద్యం ,తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ పెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు,ఉపాద్యాయులు, అతిథులకు, అవసరమైన వసతి భోజనం,, రవాణా ఏర్పాట్లపై సంబందిత అధికారులకు వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు ,ఉపాద్యాయులు ,శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేఫథ్యంలో వారికి ఏలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళిక తో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు ఉపాద్యాయులు, సందర్శకులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. సైన్స్ పెయిర్ ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా స్పష్టమైన సూచికలు భద్రతా చర్యలు పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబందించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి భోజనం, రవాణా ,భద్రతా పారిశుద్యం ,వైద్య సేవలు ,విద్యుత్ ,తాగునీరు తదితర విభాగాల కమిటీలు బాద్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొనున్న విద్యార్థులు ఆనందంగా ,ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లోపాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈ ఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖాదికారి వెంకటేశ్వర్లు జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, నోడల్ అదికారి లింబాజీ ప్రింట మీడియా కమిటీ కన్వీనర్ ఎండి జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అదికారులు ,నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్ ,విజయకుమార్, వెంకట్ నర్సింలు ,అనురాధ, వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు దీటుగా జనసేన పోటీ

### జనసేన రాష్ట్రనేత రాదారం రాజలింగం

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా బరిలో దిగుతుందని గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎన్నికల ఇంచార్జి రాదారం రాజలింగం స్పష్టం చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడరు. రాదారం రాజలింగంకు నియోజకవర్గం ఇంచార్జి దాసరి పవన్ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాదారం రాజలింగం మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. పవన్ కళ్యాణ్‌కు రెండు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్ల లాంటివన్నారు. తెలంగాణ రాష్ట్రంపై పవన్ కల్యాణ్‌పై ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతో తెలంగాణలో జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో జనసేన పార్టీ విజయదుందుబి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జనసేన వీరమహిళ రాష్ట్ర చైర్మన్ మండపాక కావ్య, నియోజకవర్గం ఇంచార్జి దాసరి పవన్, నాయకులు రమేశ్‌కుమార్. జమున. కృష్ణ, పర్శురాములు, మల్లేశం. ప్రశాంత్. రమేశ్. నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మాధవి, పట్లోరి మాధవి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్ర సాదాలు అందజేశారు. గ్రామానికి చెందిన చాకలి సాయిబాబా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శ ర్మ మాట్లాడుతూ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సమస్యలపై క్యాబినెట్‌లో ఆమోదం చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత మొట్టమొదటి సారిగా రాష్ట్ర క్యాబ్ నెట్ మీటింగ్ సమ్మక్క, సారలమ్మల యుద్ధ భూమి సన్నిధిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషమని టీఎస్ ఏటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన బిక్షమయ్య తెలిపారు. నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాబ్‌నెట్ లో ఆదివాసీల సమస్యలకు, డిమాండ్లను పరిష్కారం చూపాలని, మేడారం జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలి, ఎస్టి జాబితా నుండి లంబాడాలను తొలిగించాలన్నారు. జీవో నెంబర్ 3ను పునరుద్ధరణ చేయాలని, ఆ స్థానంలో కొత్త జీవోను తీసుకవచ్చి చట్టం చేసి ఏజెన్సీ ఆదివాసీనిరుద్యోగ యువత కు వంద శాతం ఉద్యోగాల కల్పన జరిగే విధంగా రిజర్వేషనలను కలిపించాలన్నారు. 1/70 ని అమలు చేసి మేడారం జాతర ట్రస్ట్ బోర్డ్ లో ఆదివాసీలను నియమించేందుకు ఒక జీవోను ను తీసుకరావాలని, ఉమ్మడి జిల్లాలలో ఏజెన్సీ ఆదివాసీ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలన్నారు.

# సిఎం కప్ టార్చ్ ర్యాలీ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**సిఎం కప్ టార్చ్ ర్యాలీలో భాగంగా అల్లాదుర్గం గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై శంకర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా Arrive alive కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రోడ్ యాక్సిడెంట్లు నివారించడానికి డ్రైవింగ్ చేసే సమయంలో సీట్ బెల్టు బైక్పై వెళ్తున్న వారు హెల్మెట్ మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించే విధంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, తహసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాశ్ ఎంఈఓ ఆయా గ్రామాల మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్, విఠల్ కవిత, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరప్ప, ఉప సర్పంచ్ పాండు, బాలకిషన్ విద్యార్థులు యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ నుండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వరకు సిఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు.




**పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం సిఎం కప్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు, పాఠశాల ఇన్చార్జి అంజా గౌడ్ మాట్లాడుతూ, పల్లెనుండి ప్రపంచ స్థాయి విజేతలు గా ఎదగాలన్న ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో సిఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వివిధ క్రీడలలో గ్రామస్థాయి పోటీలను సోమవారం నుండి కొనసాగుతాయి అన్నారు. ఆన్లైన్ చేసుకున్న ప్రతి ఒక్కరు ఈ పోటీలలో పాల్గొంటారని వారు వెల్లడించారు. ఈ ర్యాలీలో పీడీలు రమేష్, రాజేందర్ ప్రభాకర్, రేణుక ఉపాధ్యాయులు రియాజ్, యాదయ్య, కృష్ణ కాంత్, మంగ నర్సింలు, శ్రీహరి రవికాంత్ పాల్గొన్నారు.

## దుబ్బాక మున్సిపాలిటీ వార్డు రిజర్వేషన్లు ఖరారు

**ప్రజాపక్షం/దుబ్బాక:**దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల వార్డుల వారీగా రిజర్వేషన్ శనివారం ప్రకటించారు. దుబ్బాక మున్సిపాలిటి పరిధిలోని 20వార్డులకు కలెక్టర్ హైమావతి అధ్యక్షతనలో రిజర్వేషన్ల ఖరారు చేశారు. 20 వార్డు ఉండగా చైర్మ పర్సన్ సీటు బీసి మహిళకు కేటాయించారు. 1వ వార్డు( ఎస్సీమహిళ), 2 వార్డు ఎస్సీ జనరల్, 3వ వార్డు జనరల్ మహిళ, 4వ వార్డు జనరల్, 5వ వార్డు బీసీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు జనరల్ మహిళ, 8వ వార్డు బీసి జనరల్, 9వ వార్డు ఎస్టీ జనరల్, 10వ వార్డు జనరల్ ,11వ వార్డు బీసీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ వార్డు ఎస్సీ జనరల్, 15వ వార్డు బీసి మహిళ, 16వ వార్డు జనరల్ , 17వ వార్డు జనరల్, 18వ వార్డు బీసి జనరల్, 19వవార్డు బీసి మహిళ, 20 వార్డు జనరల్ మహిళగా కేటాయించారు.

## గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మకు బోనాలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేటలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం గంగమ్మకు బోనాలు సమర్పించారు. మాఘ అమావాస్య సందర్భంగా ప్రతి ఏటా గంగమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితీ, ఆనవాయితీ ప్రకారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుండి పాపన్నపేట శివారులో గల గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వివిధ నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం పూట పాపన్నపేట పురవీధుల గుండా బోనాలు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ ఊరేగింపులో డీజే చప్పులు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల సిగాలు అందరిని ఆకట్టుకున్నాయి. సంఘం నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో నాలుగు మున్సిపల్ చైర్మన్ పదవులు మహిళలకే

75 వార్డులకు డ్రా పద్దతిలో రిజర్వేషన్లు ఖరారు



**ప్రజాపక్షం/మెదక్:** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మెదక్ జిల్లాలో శరవేగంగా కోనసాగుతుంది. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. మెదక్, రామయంపేట్, నర్సాపూర్,తూప్రాన్ మున్సిపాలిటీలల్లో ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఇప్పటికే విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ కూడా పూర్తయింది. నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించి 75 వార్డులు ఉన్నాయి. 75 వార్డులకు మహిళ రిజర్వేషన్లను శనివారం కలెక్టర్ కార్యాలయంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, ప్రత్యేక అధికారి సంధ్య, నర్సాపూర్, తూప్రాన్, మెదక్ ఆర్డీవోలు , మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్దతిలో ఖరారు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ, మున్సిపాలిటీ వార్డుల మహిళా రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లాలోని మెదక్ మున్సిపాలిటీ లోని 32 వార్డు లు, నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15 వార్డు ల తూప్రాన్ మున్సిపాలిటీలో 16 వార్డులకు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు మహిళ రిజర్వేషన్ ఖరారు లో భాగంగా మున్సిపాలిటీలకు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సి ఎస్టిలది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను, జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించారు.మెదక్ మున్సిపల్ 32 వార్డుల రిజర్వేషన్లు మెదక్ మున్సిపాలిటీ లో ఉన్న 32 వార్డుల రిజర్వేషన్ వివరాలు 1 వార్డు ఎస్సి మహిళ, 2 ఎస్టిజనరల్,3 జనరల్ మహిళ, 4 జనరల్ మహిళ, 5 జనరల్, 6 జనరల్,7 బిసిమహిళ,8 బిసిమహిళ,9 జనరల్, 10 జనరల్ మహిళ, 11 బిసీ మహిళ, 12 బిసిమహిళ, 13 ఎస్సి మహిళ, 14 జనరల్ మహిళ, 15బిసిజనరల్, 16 బిసిజనరల్,17 జనరల్ మహిళ, 18 ఎస్సి జనరల్, 19 జనరల్, 20 బిసిజనరల్,21 బిసిమహిళ, 22 జనరల్, 23 జనరల్ మహిళ, 24 బిసిజనరల్, 25 బిసి జనరల్, 26 ఎస్సి జనరల్, 27 జనరల్ మహిళ, 28 జనరల్ మహిళ, 29 బిసిజనరల్, 30 జనరల్, 31 జనరల్, 32 వార్డుకు జనరల్ మహిళలకు రిజర్వేషన్ ఖరారు చేశారు.రామయంపేట్ మున్సిపల్ 12 వార్డుల రిజర్వేషన్లురామాయంపేట మున్సిపల్ లో ఉన్న 12 వార్డుల రిజర్వేషన్ల వివరాలు 1 వార్డు జనరల్ మహిళ,2 ఎస్సి జనరల్,3 ఎస్టి జనరల్,4 ఎస్సి మహిళ,5 జనరల్ మహిళ,6 జనరల్,7 జనరల్,8 బిసి జనరల్,9 బిసిజనరల్,10 జనరల్ మహిళ,11 జనరల్ మహిళ,12 వార్డుకు బిసిమహిళకు రిజర్వేషన్ కేటాయించారు.నర్సాపూర్ మున్సిపల్ 15 వార్డుల రిజర్వేషన్లునర్సాపూర్ మున్సిపాలిటీ లో ఉన్న 15 వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ వివరాలు...1 వార్డుకు ఎస్సి మహిళ,2 జనరల్,3 బిసిమహిళ,4 జనరల్ మహిళ,5 జనరల్ మహిళ,6 బిసి జనరల్,7 జనరల్,8 బిసిజనరల్,9 జనరల్,10 ఎస్టి జనరల్,11 ఎస్సి జనరల్,12 బిసిమహిళ,13 జనరల్,14 జనరల్ మహిళ,15 వార్డుకు జనరల్ మహిళ స్థానాన్ని కేటాయించారు.

తూప్రాన్ మున్సిపల్ 16 వార్డుల రిజర్వేషన్లు

తూప్రాన్ మున్సిపల్ లో ఉన్నా 16 వార్డుల రిజర్వేషన్ల వివరాలు...1 వార్డుకు జనరల్ మహిళ,2 జనరల్,3 జనరల్,4 ఎస్టి జనరల్,5 బిసిజనరల్,6 జనరల్ మహిళ,7 బిసిజనరల్,8 బిసిమహిళ,9 బిసిజనరల్,10 ఎస్సి మహిళా,11 ఎస్సి జనరల్,12 బిసిమహిళ,13 జనరల్,14 జనరల్ మహిళ,15 జనరల్ మహిళ,16 వార్డుకు జనరల్ మహిళ స్థానాన్ని రిజర్వేషన్ ఖరారు చేశారు.నాలుగు మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్లు మహిళలకేమెదక్ జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీలో చైర్మన్ పీఠాన్ని మహిళలకే కేటాయించారు. మెదక్,రామాయంపేట, నర్సాపూర్,తూప్రాన్ చైర్మన్ ల రిజర్వేషన్లు మహిళలకే మున్సిపల్ శాఖ ఖరారు చేశారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ గా బిసిమహిళ ను ఖరారు చేయగా,రామయంపేట్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీల కు చైర్మన్ పీఠాన్ని జనరల్ మహిళలకు కేటాయించారు.చైర్మన్ పీఠంపై ఆశ పెట్టుకున్న ఆశావహులకు నిరాశే మిగిలింది.

# ఆయిల్‌పాం పంటలతో ఎన్నో లాభాలు

జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్‌సింగ్



**ప్రజాపక్షం/శివ్వంపేట:** ఆయిల్‌ఫాం పంటలను సాగుచేయడం వల రైతులకు మరెన్నో రాబడులను పొందవచ్చునని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ప్రతాప్‌సింగ్ అన్నారు. మండలంలోని చిన్నగొట్టిముక్ల శివారులో సాగవుతున్న ఆయిల్‌ఫాం తోటలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగు కోసం అవసరమయ్యే మొక్కలు 200 ఉండగా సబ్సిడిపై ప్రభుత్వం రూ. 20లకే అందిస్తుందని ఆయన తెలిపారు. పంట సాగుకు డ్రిప్ సబ్సిడి ఎస్సి, ఎస్టీలకు వందశాతం, జనరల్ రైతులకు 90 శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తుందని ఆయన వివరించారు. ఆయిల్‌ఫాం సాగును ప్రొత్సహించేందుకు రైతు భరోసాతో పాటు అంతర పంటలను సాగుచేసుకోవడానికి ఎకరానికి రూ. 2100, ఎరువుల కోసం మరో రూ. 2100 రూపాయలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయిల్‌ఫాం సాగుతో రైతులు మంచి దిగుబడులను సాధించి ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందడానికి ఆస్రాం ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి సంతోష్, హెచ్ఈఓ గోవింద్, లివ్ ఫాం రిసోర్స్ కంపెనీ టెక్నికల్ పర్సన్ ఆజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు స్థలాలు పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్

**ప్రజాపక్షం/వేములవాడ:**వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు స్థలాలు ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి, చందుర్తిలో వేర్ హౌస్ గోదాం కోసం, మర్రిపల్లి గ్రామంలో రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి, వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి వద్ద బిసిభవన్ నిర్మాణానికి రెవెన్యూ అధికారులతో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థలాలు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో స్థలాలకు సంబంధించిన నక్షాలు పరిశీలించి అధికారులతో చర్చించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లు భూపతి, అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాల అనుమానంతో వ్యక్తిపై హత్యాయత్నం

ఐదుగురు అరెస్ట్ : ఎస్ఐ అనూష

**ప్రజాపక్షం/జన్నారం :** మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో ఓ వ్యక్తిని విద్యుత్ షాక్ ఇచ్చి చంపేందుకు ప్రయత్నించిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం లింగయ్యపల్లి గ్రామానికి చెందిన ఉడుతల చిన్న గంగయ్య కొత్త పుట్టిగూడ గ్రామంలో తన గొర్రెలను మేపుకుంటూ అక్కడే నివసిస్తున్నాడు. ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి సమయంలో నిందితులు అతనిపై హత్యాయత్నం చేశారు. కొత్త పుట్టిగూడకు చెందిన ఆత్రం తిరుపతి, ఆత్రం అర్జున్, లింగయ్యపల్లికి చెందిన మెరుగు మహేష్, ఉడుతల మల్లేష్, దండేపల్లి మండలం మొకాసిగుడాకు చెందిన కోవా అధిరావ్ కలిసి ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. తమ కుటుంబాల్లో జరుగుతున్న మరణాలు, అనారోగ్యం, గొర్రెల మృతికి చిన్న గంగయ్య చేస్తున్న మంత్రాలే కారణమని నిందితులు బలంగా నమ్మారు. అతడిని చంపితేనే తమ సమస్యలు తొలగిపోతాయని భావించి పథకం ప్రకారం విద్యుత్ వైర్లు అమర్చి హత్య చేయడానికి ప్రయత్నించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకుని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం వారికి 14 రోజుల రిమాండ్ విధించింది.

# గంగమ్మ గుడి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ పట్టణంలో గంగపుత్రులు, గంగమ్మ తల్లి భక్తులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న గంగమ్మ తల్లి దేవాలయానికి 80 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే పని చేస్తున్నామని, మీరందరూ ప్రభుత్వానికి సహకరించి అండగా ఉండాలని, మోసపూరిత మాటలను నమ్మవద్దని మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలని కోరారు.

# బొగ్గు టిప్పర్ల అతివేగం వాహనదారులకు శాపం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న టిప్పర్ లారీలు తోటి ప్రయాణికుల పాలిట శాపంగా మారాయి. శ్రీరాంపూర్ జిఎం కార్యాలయ సమీపంలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండడం, రోడ్డుకు ఇరుపక్కల ఉన్న హోటళ్ల కారణంగా వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ఇలాంటి రద్దీ సమయంలో ఇందారం ఐకె ఓపెన్ కాస్ట్ నుండి సిహెచ్‌పికి బొగ్గును తరలిస్తున్న టిప్పర్ల పైన టార్పాలిన్ కవర్లు కప్పకపోవడంతో బొగ్గు పెళ్ళలు, ధూళి రేణువులు వెనుక వచ్చే వాహనదారుల కళ్లలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. లోడుతో వెళ్లే లారీల పైన తప్పనిసరిగా సేఫ్టీ కవర్ కప్పాలనే నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు యజమానులు, డ్రైవర్లు వీటిని బేఖాతరు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు పాటించని లారీల వల్ల సామాన్య ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సేఫ్టీ కవర్ లేకుండా తిరుగుతున్న బొగ్గు లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను పక్కాగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల వ్యయనిర్వహణ ఖాతాలు సమర్పించండి: ఎంపిడిఓ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**పంచాయితీ ఎన్నికల వ్యయనిర్వహణ ఖాతాలు మండలపరిషత్ కార్యలయంలో తప్పనిసరిగా సమర్పించాలనిఎల్లారెడ్డిపేట మండలపరిషత్ అధికారి గుండోజు సత్తయ్య అన్నారు. జిల్లాకలెక్టర్ గరిమాఅగర్‌వాల్ ఆదేశానుసారం మొదటి,రెండో,తుది విడతల వారిగా జిల్లాలో నిర్వహించిన తేదిలకు గడువులోగా ఎన్నికలలో పోటిచేసిన అభ్యర్థులు 45 రోజుల లోగా సమర్పించాలని ఆదేశాలు ఉన్నాయి.ఎల్లారెడ్డిపేటలో మూడో విడత ఉంది కావున జనవరి 30తేదిలోగా తప్పనిసరిగా వ్యయనిర్వహణ ఖాతాలను సమర్పించాలని కోరారు.


# కాంగ్రెస్‌లోకి రాజన్న యూత్ అధ్యక్షుడు

ప్రభుత్వ విప్ శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడలో మున్సిపల్ ఎన్నికల ముందే రాజకీయం వేడెక్కింది.బిజెపి పార్టీ యువ నాయకుడు, రాజన్న యూత్ అధ్యక్షుడు బోనాల శివ ఆధ్వర్యంలో సుమారు 150 మంది కార్యకర్తలు బిజెపికి గుడ్ బై చెప్పారు. వీరంతా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే తాము కాంగ్రెస్‌లో చేరినట్లు బోనాల శివ ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల వేళ ఈ వలసలు బిజెపికి భారీ దెబ్బగా మారనున్నాయి.

# భీమయ్యక్ జాతరలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం / తిర్యాణి:** మండలంలోని సుంగాపూర్ గ్రామంలో వెలసిన భీమయ్యక్ జాతరలో ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవ లక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సుంగాపూర్ లోని భీమయ్యక్ ఆలయంతో పాటు గడల్ పల్లి గ్రామంలో నిర్వహించిన జంగో లింగో ముట్టి పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొని దేవతలకు మొక్కులు చెల్లించుకునా న్నరు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసి న కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ఉత్సాహపరిచారు. జాతరలో భాగంగా గిరిజన మహిళలతో కలిసి ఎంఎల్ఏ ఉత్సాహంగా నృత్యం చేయడం అందరినీ ఆకట్టుకు ంది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మా ట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, భక్తులకు ఎ లాంటి ఇబ్బందులు



కలగకుండా జా తర ఏర్పాట్లు ఉండాలని సూచించా రు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీష్, మాజీ డిసిసిబి డైరెక్టర్ చుంచు శ్రీనివాస్, మాజీ జడ్పిటిసిలు చంద్రశేఖర్, వెద్మ కమల, మాజీ ఎం పిపి మర్సకోల శ్రీదేవి, నాయకులు గుణవంత్ రావు, మల్లేష్, భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట:** లక్షెట్టిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి పాలకుర్తి స త్యనారాయణ (63), ఆయన భార్య రమ (59 ) కన్యాకుమారి వద్ద జరిగిన రోడ్డు ప్ర మాదంలో మృతి చెందారు. పట్టణంలో సత్యనారాయణ జనరల్ స్టోర్ నిర్వహిస్తున్న ఈ దంపతులు మరణించడంతో లక్షెట్టిపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నెల 8వ తేదీన వీరిద్దరూ అయ్యప్ప మాల ధరించి ఒక ప్రైవేట్ టూరిస్ట్ వాహనంలో శబరిమల యాత్రకు వెళ్లారు. ఈ నెల 15న మకర సం క్రాంతి రోజున అయ్యప్ప స్వామిని దర్శించుకున్న అనంతరం తిరుగు ప్రయాణమయ్యా రు. ఈ క్రమంలో కన్యాకుమారి బైపాస్ రోడ్డు వద్ద స్వాముల దర్శనం కోసం వాహనాన్ని నిలిపివేశారు. సముద్ర స్నానాలు ఆచరించి సమీపంలోని ఆలయాలను సందర్శించిన తర్వాత తిరిగి వాహనం వద్దకు చేరుకునేందుకు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ఒక వాహనం వీరిని ఢీకొట్టింది. దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రా ణాలు కోల్పోయారు. మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.